60th Year of Publication షష్ట్యబ్దిపూర్తి సంవత్సరం

# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 10
10-3-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

### పార్టీని వదలిపోరు - పబ్లిక్ గా బయటకురారు - ఒద్దికగానూ వుండరు!

# అసమ్మతివాదుల చీకాకు వైఖరి!

తెలుగుదేశం అసమ్మతివాదులు ఎన్.టి ఆర్ నిర్మించిన విగ్రహానే, ఆయనపై ప్రయోగిస్తున్నారు. తన పదవికి ముప్పువస్తే ప్రజాస్వామ్య సూత్రాలను వల్లె వేయడం ఆయనకు మామూలు. తానేమిచేసినా తన కోసంకాక ప్రజలకోసం చేస్తున్నట్లు అభిప్రాయం సృష్టించడంలో ఆయన నేర్పరి. మాజీమంత్రులు త్రయంకూడా ఇప్పుడవే పాఠాలను వల్లెవేస్తున్నారు. 1984 లో ఆయన ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని గావుకేకలు వేసినట్లుగానే ఇప్పుడు పీడ అంతరంగిక ప్రజాస్వామ్యమని ఆక్రోశిస్తున్నారు. తెలుగుదేశం ఎన్టీఆర్ ఒక్కడి సొత్తు కాదని, ఎందరో తమ రక్త మాంసాలు వెచ్చించి స్థాపించిన పార్టీ అని వసంత నాగేశ్వరరావు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. పార్టీనుంచి మేము వైదొలగము; పార్టీలో ప్రజాస్వామ్యం స్థాపిస్తాం అంటున్నారు అసమ్మతివాదులు.

తెలుగుదేశంపార్టీకి, ఎన్. టి. రామారావుకు ఇదొక విచిత్రమైన సమస్యగా పరిణమించింది. శ్రీనివాసులురెడ్డి, ముద్రిగడ పద్మనాభంవంటి వారివలె వీరు నాయకుడ్ని తిట్టడంలేదు; సభలు సమావేశాలు జరపడంలేదు; అట్లని పార్టీకి, నాయకుడికి విధేయులుగా వుండడంలేదు. వారు పాతవారివలె వ్యవహరించివుండే ఈపాటికి వారిని బెల్లనికాసులుగా నిరూపించివుండే వారు ఎన్.టి. రామారావు. వారు ఆ అవకాశం ఇవ్వకుండా, కంట్లో దుమ్ముమాదిరి చీకాకు కల్గిస్తుండడంతో ఆయనకు ఏమి చేయాలో దిక్కుతోచడంలేదు.

మామూలు పరిస్థితులలో అయితే కె.ఇ కృష్ణమూర్తి అసెంబ్లీలో ప్రదర్శించిన తిరుగుబాటుకు ఆయనకు ఈపాటికి సంజాయిషీనోటీసులపరంపర ప్రారంభమై వుండేది. కాని, అంతటి తీవ్రచర్యకు వారు అవకాశం ఇవ్వరపోవడమేకాదు-ఎంతో జాగరూకతతో, వైవిధ్యంతో అనుసరిస్తున్న పంథావల్ల, వారికి సాక్షాత్తు చంద్రబాబునాయుడుతోసహా అసంఖ్యాకమైన ఎమ్మెల్యేల సానుభూతి లభిస్తున్నది.

అయితే కృష్ణమూర్తి, జానారెడ్డి, వసంత త్రయం ఏ విషయంలోనూ తొందరపడడంలేదు. శ్రీనివాసులరెడ్డివలె పత్రికల కెక్కడంలేదు. తాము చేసేపనేదో సైగ్గా, బయటకు పొక్కకుండా చేసుకుంటూపోతున్నారు; నిత్యం ఎందరో ఎమ్మెల్యేలు వారిని కలుస్తున్నారు; అభిప్రాయాలు కలబోసుకొంటున్నారు; భవిష్యత్ విషయమై చర్చలు జరుపుతున్నారు.

అయితే ఇవంతా లోలోపలే జరిగిపోతుండడంవల్ల పైకిమాత్రం అసమ్మతి అణగిపోయిన భ్రమకలుగుతున్నది. వీరి చర్చలు, సమావేశాలవల్ల ఇప్పటికిప్పుడు తెలుగుదేశంపార్టీకి సంభవించే ప్రమాదమేదీ లేదన్నదిమాత్రం వాస్తవం. పార్టీలో వుండే రేపటి ఎన్నికలలో టిక్కెట్ వస్తుందన్న గ్యారంటీకూడా లేకపోయినా, పార్టీ వదలి వేయగల్గిందేమీలేదనే నిస్పృహ అసమ్మతివాదుల స్పీడుకు బ్రేక్ వేస్తున్నది. ఇది గ్రహించబట్టే ఎన్టీఆర్ ఈ కార్యకలాపాలను లెక్కచేయడంలేదు. ఆయన నింపాదిగా, నిమ్మకంగా విశ్వామిత్ర షూటింగ్ ఏర్పాట్లలో నిమగ్నమైవున్నారు.


ఎందువల్లనో సాంప్రదాయాలకు, పార్టీ సిద్ధాంతాలకు, నీతిసూత్రాలకు తిలోదకాలిచ్చి, ఆత్మాభిమానంపైతం విడిచి మార్క్సిస్టు నాయకులు అసమ్మతివాదుల వ్యవహారంలో తలదూర్చారు. నర్రా రాఘవరెడ్డి ప్రభృతులు మాజీమంత్రులను కలిసి తెలుగుదేశాన్ని బల్పరీయవద్దని ప్రోత్సాహం పట్టారు. వారికి ఎన్టీఆర్ పై జాలివుండికాదు.

—కొరవ 7వ పేజీలో

### విశ్వామిత్ర పూర్తయితేనే ఎన్నికలు?


## మీ ఆతిధ్య సేవలో నాలుగో అడుగు వేస్తున్నాం-
## మీ ఆదరణను మళ్లీమళ్లీ వాంఛిస్తున్నాం!

నెల్లూరు నగరానికి మధ్యలో వున్నా,
నెల్లూరు మర్యాదలకు మాత్రం
మొదటి వారిగా ప్రసిద్ధి పొందాం!
పొందికైన గదులు, పసందైన విందులు
చూడ చక్కటి అలంకరణ
మళ్లీ కావాలన్పించే ఆదరణ
వీనుల విందైన సంగీతం
జేబుకు భారంకాని పొదుపరులం-
మంచి హోటల్ లో విడిది
దిగాలనే మీకు
ఇంతకు మించిన స్థలం
వేరెందులోనూ దొరకదు!



మార్చి 12
మా సంస్థకు
మూడవ పుట్టినరోజు
మీ సేవకు మరొక
మజిలి దాటామని
సంతసించే
పండుగరోజు

## హోటల్ స్వాగత్

(ఎయిర్ కండిషన్డ్)
గువ్వల వెంకటసుబ్బారెడ్డి కాంప్లెక్స్
జవహర్ లాల్ నెహ్రూ రోడ్డు నెల్లూరు-8
ఫోన్స్: 7196, 7197, 7198

గువ్వల శ్రీనివాసులురెడ్డి, గువ్వల సుధాకరరెడ్డి, బి.కాం.బి.ఎల్.
మేనేజింగ్ పార్ట్‌నర్స్

# నెల్లూరు గుచ్చుళ్ళు
విలక్షకుడు

## జనార్దనరెడ్డి

పిసిసి అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దన రెడ్డి 9 తేది ఉదయం నుంచి నెల్లూరుజిల్లా పర్యటనలో వున్నారు. ఆరోజాయన మేనకూరు, పెదమిడి, ఇత్తిపరం, కోటంబేడు, చిలమానూరు, వెంకటగిరి, డక్కిలి తదితర గ్రామాలు తిరిగారు; 10 తేది చింతాన్ దేవు, గుర్రంకొండ, ఆదిమేదిపాడు, వక్కాడిపాళెం, పల్లిపాడు, మనుబోలు, అలిమిలి, జయంపు తదితర గ్రామాలు సందర్శించారు.

రేపు (11 తేది) ఉదయం నెల్లూరు వస్తారు. సాయంత్రం ఆత్మకూరులోసభ. రాత్రికి మెయిల్ లో లాకేపల్లిగూడెం వెళ్తారు.

## రామనారాయణరెడ్డి

రోడ్ల మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 12 తేది ఉదయం నెల్లూరులో కావేరి ఎక్స్‌ప్రెస్ దిగుతారు. ఉదయం నెల్లూరు ఆస్పత్రి ప్రారంభోత్సవం, సాయంత్రం వేణుగోపాలస్వామి, నారాయణ జూనియర్ కాలేజి విద్యార్థిసభలు, రాత్రికి మద్రాసు; అక్కణ్ణుంచి ఆదే హైదరాబాదుకు విమానంలో ఎగిరివెళ్తారు.

## కొత్త ఎస్. పి.

కొత్త పోలీసు సూపరింటెండెంట్ శ్రీ గౌతమ్‌కుమార్ 9 తేది పదవీబాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. ఎ. చౌదరి కుమారుడట ఈయన. ఐపిఎస్ అధికారులకు సహజమైన దరకుదనం, చురుకుదనం వున్నవారంటున్నారు. రోతపట్టిపోయిన నెల్లూరు పోలీసు యంత్రాంగాన్ని ఈయనైనా బాగుచేస్తారేమో చూడాలి!

## వ్యవసాయాధికారి

నెల్లూరు వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ కోటేశ్వరరావు రిటైరైనారు; ఆయనస్థానంలో నెల్లూరు ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ డిప్యూటీ డైరెక్టరుగా పనిచేస్తున్న శ్రీ ఆదినారాయణ ప్రమోషన్‌పై నియమింపబడినారు.

## సంచలనం కల్గించిన జైలు అధికారి పరారి

నెల్లూరు జిల్లా జైలు సూపరింటెండెంట్ శ్రీ కె. రామమోహన్ గుప్త 8 తేది సాయంత్రం నుంచి హఠాత్తుగా అదృశ్యమైపోయారు. తన స్నేహితుడైన బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ ఇంటికివచ్చి, ఆయన లేనసమయానికి అర్థిసి అక్కడ దగ్గరచేరి, భార్యాపిల్లలను పిల్చుకురమ్మని చీటి పంపారట. వారు వచ్చేసరికి ఆయనక్కడ లేడు. ఆరోజునుంచి మళ్ళీ తిరిగిరాలేదు.

గుప్తకు మూఢభక్తి మెండుగావుందట. గుళ్ళు గోపురాలతోపాటు కోయదొరలు, దొంగసాములంటేకూడా విపరీతమైన గురి అట. ఆ పిచ్చిలోపడి ఎటో పోయి వుంటారని అనుమానిస్తున్నారు. ఆయన శ్రీకాకుళం జిల్లావాసి. 9 తేది ఉదయం రాజమండ్రి జైలర్ డి ఐ జి కి ఆయన నుంచి సెంట్రల్ పోస్టులో వచ్చిందట. అయితే అందులో తనెక్కడుండేది వ్రాయలేదట.

ఇటువంటి అస్థిరచిత్తులను జైలురక్షణ వంటి బాధ్యతాయుత పదవులలో వుంచడం మంచిదా?

## పిల్లల చిత్రోత్సవంలో 30 వేలు స్వాహా?

జిల్లాసమాచారశాఖ ఇటీవలనిర్వహించిన చిల్డ్రన్ ఫిలిం ఫెస్టివల్ లో 30 వేల రూపాయలకు పైగా స్వాహా జరిగినట్లు వదంతిగావుంది. ప్రభుత్వ ఉత్సవంకాబట్టి థియేటర్ యజమానులు ఫ్రీగా ప్రదర్శించారట. టిక్కెట్ కలెక్షనూ అధికారులే చేశారట. అయితే వచ్చినమొత్తంలో సగం మాత్రమే లెక్కల్లోచూపారని, మిగతా సగం గుటకాయస్వాహా అయిపోయిందని అంటున్నారు. ఆఫీసు అటెండర్ల దగ్గరే 20 వేల రూపాయల చిల్లర నాణాలు ఉన్నాయట. లెక్కల్లోచూపినదానిలో 16 వేలు మాత్రం వాళ్ళు వైల్ఫేర్ ఫండ్ కు ఇచ్చారట.

డి. పి. ఆర్. ఓ. కార్యాలయం సకల సమస్యలకు నిలయమైపోయింది, ఓ ఉద్యోగిని పోలీసులు అరెస్టుకూడా చేసి వదిలిపెట్టారని తెలుస్తోంది. కలెక్టరుగారూ..మీరు పిల్చి మందలిస్తేగాని దారికి వచ్చేట్లులేదండి!

## టివిల సర్వీసు

ఆత్మకూరు అడ్వొకేట్ శ్రీ ఎస్. మహాదేవరెడ్డి కుమారుడు ఎస్. రవీంద్రరెడ్డి వి. ఆర్. కాలేజి ఎదురుగా ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్ అనే టి. వి. సర్వీసు కేంద్రం ప్రారంభించారు. అన్నిపార్టీల రాజకీయవాదుల సమక్షంలో జరిగిన ప్రారంభోత్సవం మహాదేవరెడ్డిగారి సర్వజనప్రియత్వాన్ని ప్రదర్శించింది.

## ప్రమాదపు చావు

24 తేది రాత్రి టి.టి.డి. వద్ద ట్రంకు రోడ్డుమీద టవున్ బస్సులు పోటాపోటీల్లో గుద్దుకుని, చావుబ్రతుకుల్లో మద్రాసులో చికిత్స పొందుతుండిన నందనవనం సుధాకర్ (80) 8 తేది హరీ అన్నాడు. పాపం పేదవాడు; తల్లిదండ్రులు, భార్య, ఇద్దరు ఆడపిల్లలు వున్నారు.

ఘోరమైన విషయం ఏమిటంటే- అతని మీద టవున్‌బస్సు ఎక్కితే, పోలీస్ లారీ ఎక్కినట్లు రికార్డు చేశారట; చట్టప్రకారం వారు చేరి తన్నితోలితే అప్పుడు సవరించి బస్ ఎక్కించబడినట్లు వ్రాశారట.

పీనుగులపాలిట ఈ టవున్ బస్సులు మృత్యుదేవతలయ్యాయి. ఏమిటీ పీటీ పోటీలను, స్వైరవిహారాన్ని అరికట్టలేకున్నారు. ఆర్. టి. ఓ. గారు నిన్ననేడు ఈవిషయంలో శ్రద్ధవహిస్తున్నారని వింటున్నాము. ట్రాఫిక్ పోలీస్ రోడ్లో కంబాలవలె నిల్చొని జాలాజాలీ కొట్టడం తప్ప, వాహనాల రాకపోకలను బొత్తిగా క్రమబద్ధం చేయడంలేదు.

సుధాకర్ కుటుంబానికి వెంటనే తగిన పరిహారమివ్వడం అవసరం.

## రోటరీ గవర్నరు శ్రీ జె. వి. రెడ్డి



నెల్లూరు ఫైనాన్స్ కార్పొరేషన్ అధిపతి శ్రీ జె. వి. రెడ్డి 816 వ జిల్లా రోటరీ గవర్నరుగా నియమితులైనారు. ఈ రోటరీ జిల్లాలో రాయలసీమ నాలుగు జిల్లాలు, నెల్లూరు; కర్నాటకలోని షిమోగా, బళ్ళారి, బీదర్, రాయచూర్ జిల్లాలకు చెందిన 40 క్లబ్బులు వుంటాయి. అంటే జె. వి. రెడ్డి పాలనక్రింద తొమ్మిది జిల్లాల రోటరీక్లబ్బులుంటాయన్నమాట!

శ్రీ జె. వి రెడ్డి కనీసం పాతికేళ్ళుగా రోటేరియన్‌గా వుంటున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఏటాజరిగే రోటరీ సమావేశాలకు హాజరుకావడమేకాక, అంతర్జాతీయ రోటరీసభలకు నాలుగైదుసార్లు అమెరికాకూడా సందర్శించారు.

రోటరీక్లబ్బు నిర్వహించే సంఘ సేవా కార్యక్రమాలన్నిటిలో శ్రీజె.వి.రెడ్డి ఉత్సాహంగా పాల్గొంటారు. ముఖ్యంగా పదేళ్ళక్రితం నెల్లూరులోఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరాన్ని కరవైరోజులపాటు నిర్వహించి, బయటనుండి నిపుణులను పిలిపించి మూడు నాలుగు వందలమంది రోగులకు చికిత్స

—తరువాయి 7 వ పేజీలో


శ్రీ రామకృష్ణాశ్రమము నవలాకులతోట

★ ఆహ్వానము ★

1989వ సం॥ మార్చి 22, 23, 24 వ తేదులలో నెల్లూరు నవలాకులతోటలో స్థాపింపబడిన శ్రీ రామకృష్ణాశ్రమములో పూజ్యపాద శ్రీశ్రీశ్రీ పూర్ణానంద స్వాముల వారి ఆధ్వర్యమున చతుర్థ వార్షికోత్సవము జరుగును. భక్తాదులెల్లరు విచ్చేసి మహాత్ముల వాగామృతమును గ్రోలి ధన్యులగుదురుగాక.





●● ఉత్తరక్రియలు

మా తండ్రి

కాకుటూరు రాఘవరెడ్డిగారు

ముత్తుకూరు

6-3-89 తేది సోమవారం స్వర్గస్థులైనారు

వారి కర్మక్రతువులు

18-3-89 తేది శనివారం పెద్దకర్మ

ముత్తుకూరులోని మా స్వగృహమున జరుగును.

కావున బంధుమిత్రులు తెలియగోరుతాము

కుమారులు : కాకుటూరు భక్తవత్సలురెడ్డి, దయాసాగర్‌రెడ్డి, సర్పంచ్-ముత్తుకూరు

మనుమడు : కాకుటూరు సూర్యప్రతాప్‌రెడ్డి (భాస్కరరెడ్డి కుమారుడు)

కుమార్తె-అల్లుడు : దేవిరెడ్డి సుగుణమ్మ-రాధాకృష్ణారెడ్డి



అన్నగారి మంత్రిత్వంలో స్థానం పొందిన
మా మిత్రుడికి ఆదరస్వాగతం
జిల్లా శ్రేయస్సుకు మంత్రిత్వమొక ఆయుధం
కావాలన్నది మా వాంఛితం!



తమ్ముడికి కొచ్చిన మంత్రిత్వం
వెనుక నీ ప్రయత్నం అనంతం
ఏ పదవీ లేకున్నా ప్రజలతో
నీ సాన్నిహిత్యం అపూర్వం!



నందమూరు నీ కిచ్చిన మంత్రిత్వం
నీ రాజకీయ అభ్యున్నతికొక చిహ్నం
ఎందరో మంత్రులైన కుటుంబంలో
నీప్రత్యేకతరుజువుకు చేయాలియత్నం

# అపూర్వ సహోదరులు వీరిద్దరు-
# అందుకోండి మా స్నేహ సుమాంజలులు!

జి. ఎస్. ఆర్. కన్‌స్ట్రక్షన్స్
కాంట్రాక్టర్స్, నెల్లూరు

మేనేజింగ్ పార్ట్‌నర్: గువ్వల సుధాకర్ రెడ్డి

---

# • అశ్రుతర్పణం •



పారమార్థిక చింతనతో, పరోపకార పరాయణతతో
ఎందరెందరికో అభిమానపాత్రురాలై-
తన ప్రేమాదరణతో, వాత్సల్యంతో
మా అందరికీ ఆప్తురాలై, మా కంటిదీపంగా
ఇంటి వెలుగుగా, మా అందరి హృదయాలను
దీప్తిమంతం చేసిన-

## శ్రీమతి దొడ్ల ఇందిరమ్మగారు

అకస్మాత్తుగా, అతిచిన్న వయస్సులోనే
3-3-89 తేది శుక్రవారం మమ్ము దుఃఖ సాగరమున ముంచి
దైవసాన్నిధ్యము చేరినది. ఆమెకు మా ప్రగాఢ శ్రద్ధాంజలి
ఘటిస్తున్నాము. వారి ఉత్తరక్రియలు
17-3-1989 తేది శుక్రవారం శిలాప్రతిష్ఠ
18-3-1989 తేది శనివారం శిలోద్వాసన
మద్రాసు, నుంగంబాకం, నం. 12 సుబ్బారావు అవెన్యూలోని
మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

దొడ్ల గోపాలకృష్ణారెడ్డి-భర్త దొడ్ల వివేకకుమార్-కుమారుడు
అల్లారెడ్డి మాలిని, కాపులూరు పద్మ, రొండా మైత్రి-కుమార్తెలు
మరియు కుటుంబ సభ్యులు.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524 001